# భక్తి శ్రద్దలతో నాగుల చవితి పూజలు



గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త): ప్రతి పల్లె గ్రామం పట్టణం అనే తేడా లేకుండా నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. శనివారం ఉదయాన్నే పొలాల గట్ల వెంబడి పయనమై పుట్ట వద్దకు చేరి పాలు,గుడ్లు ప్రసాదాలు సమర్పించి పూజలు చేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా బాణాసంచా కాల్చి పండుగ చేసుకున్నారు. అనంతరం ప్రసాదాలు స్వీకరించారు. కొందరు భక్తులు పుట్ట వద్దనే అల్పాహారం చేసి తర్వాత తమ తమ ఇళ్లకు బయల్దేరారు. ఈ సందర్భంగా జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ కుటుంబ సభ్యలతో చవితి పూజలు నిర్వహించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం



ఏలేశ్వరం అక్టోబర్ 29 (ప్రభాతవార్త): పట్టణ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు.నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశం లో వివిధ వార్డుల్లో డ్రైనేజీ ఆధునికరణ పనులకు బడ్జెట్ల లో కేటాయింపులపై కౌన్సిల్ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రతి వార్డులోను డ్రైన్ సమస్య లేకుండా ఆధునీకరణ పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ శాఖ పనితీరుపై వివరణ ఇచ్చారు. విద్యాశాఖ అధికారి బి అబ్బాయి, వైద్యఆరోగ్యశాఖ నుండి ఆసుపత్రి ఇన్ చార్జ్ మెడికల్ ఆఫీసర్ వైద్యులు జి శైలజ, విద్యుత్ శాఖ నుండి జి సూర్యనారాయణ మూర్తి, రెవెన్యూ శాఖ నుండి తాసిల్దార్ విశ్వనాథ శాస్త్రి, హౌసింగ్ శాఖ బి స్వర్ణ రాజు, ఇరిగేషన్ శాఖ నుండి ఏఈ నాగమణి తదితర అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి, బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి), దళే కిషోర్, ఎండగుండి నాగబాబు, కమిషనర్ కే ఏ కొండలరావు, మేనేజర్ ఏ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ఆత్రేయపురం మండలంలో ఘనంగా నాగులు చవితి వేడుకలు



ఆత్రేయపురం, అక్టోబర్ 29( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో శనివారం ఘనంగా నాగుల చవితి వేడుకలు జరుపుకున్నారు. మహిళలు ఆయా గ్రామాలలో తెల్లవారుజాము నుంచి గౌతమి వశిష్ట గోదావరి నదులలో స్నానాలు ఆచరించి పురాతన సంప్రదాయ అనుసారం పుట్టలో పాలు పోసి పండ్లు సమర్పించుకున్నారు. ప్రధానంగా ఆత్రేయపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల సుమారు 300 సంవత్సరాలకు పూర్వం నుంచి ఉన్న పొట్టలో పాలు పోసి ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఇక్కడ గతంలో ఉండే చిన్న పుట్ట ఈనాడు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బృహత్తరాలయంతోపాటు కళ్యాణ మండపం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భారీ విగ్రహం ఆలయం నిత్యం భక్తులతో కలకలాడుతోంది. ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని వెండి ఆభరణాలతో చూడముచ్చటగా అలంకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య ప్రముఖ నాయకులు కొరుప్రోలు వెంకటేశ్వరరావు సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించి పుట్టలో పాలు పోసుకున్నారు. స్వామివారికి వెండి నాగుపాము ను అందజేశారు. ఈ ఆలయంలో ఎలమర్తి నాగబాబు, ఆర్యవైశ్య సంఘ నాయకుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుల్లేటికుర్తి భాస్కర శర్మ స్వామివారికి అభిషేకాలు, భక్తులు సే సామూహిక పూజలు చేయించారు.

# రూ. 94. లక్షలతో మంజూరైన అదనపు భవన నిర్మాణానికి భూమి పూజ



వి.ఆర్.పురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త : మండల కేంద్రం రేఖపల్లిలోని కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలలో నాడు – నేడు కార్యక్రమంలో భాగంగా, రూ. 94.లక్షల రూపాయల నిధులతో మంజూరైన అదనపు భవన నిర్మాణ పనులకు గాను శనివారం ఎంపిపి కారం లక్ష్మి, జడ్ పి టి సి వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ పూనెం సరోజినీలు టెంకాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి, సర్పంచ్ సరోజినిలు మాట్లాడారు. కస్తూరిభా పాటశాలకు అదనపు భవనం మంజూరు కావటం అభినంధనీయమన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరతగిన పూర్తిచేయాలని ఎ ఇ సాయిరాం కు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, ఎంపిడిఒ ఫణీంద్ర, పాఠశాల చైర్మెన్ కారం విజయ, పుర ప్రముఖులు పూనెం సత్యనారాయణ, రేఖపల్లి సచివాలయం సెక్రెటరీ శివ ప్రసాద్, పంకు సత్తిబాబు, పాఠశాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# సమాజ సేవకుడు సుబ్బారావుకు గౌరవ డాక్టరేట్..



అంబాజీపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజవర్గంలోని అంబాజీపేటకు చెందిన నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగాబత్తుల వెంకట సుబ్బారావు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. యూఎస్ఏకు చెందిన " ది అమెరికన్ యూనివర్శిటీ, యునైటెడ్ నేషనల్ యూనివర్శిటీ"ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం చెన్నైలో ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. వివిధ రంగాల్లో వెంకట సుబ్బారావు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన యూనివర్సిటీలు సుబ్బారావుకు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఇమినేట్ సైంటిస్ట్ అండ్ ఫౌండర్ చైర్మన్ కమ్ ఛీఫ్ డాక్టర్ మధు కిషన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను అందుకున్నట్లు సుబ్బారావు తెలిపారు. సుబ్బారావుకు అవార్డు రావడం పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు.

# ఆదిత్య లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం



గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం లో గల ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫార్మసి కళాశాలల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. అదే విధంగా రన్ ఫర్ యూనిటీ పేరుతో 5 కిలోమీటర్ల పరుగు పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం . శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉక్కు మనిషిగా పేరుగాంచిన పటేల్ ధైర్య సాహసాలను ఆదర్శము తీసుకుని నేటి యువత ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. రమేష్ ఆదిరెడ్డి,డా. డోలా సంజయ్, డా. కె.రవిశంకర్,డా. డి. సతీష్ కుమార్, ఆయా కళాశాలల ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ బి. రాంబాబు, జె.శ్రీనివాసరావు, రఘునందన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం అక్టోబర్ 29,ప్రభాత వార్త : యానం నియోజకవర్గం పుదుచ్చేరి ప్రభుత్వంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న యుడిసి పోస్టులకు సంబంధించి వచ్చే నెలలో నోటిఫికేషన్ విడుదల చేయనున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సహకారంతో యుడిసి, ఎల్ డిసి,అసిస్టెంట్ పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ లో వివిధ కోచింగ్ సెంటర్ లో పనిచేసిన అనుభవం కలిగిన అధ్యాపకులచే అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ మేరకు శిక్షణ పొందే ఒక్కో అభ్యర్థికి పదివేల రూపాయలు ఖర్చు అవుతుందని,దానిని మొత్తం తనే చెల్లిస్తానని హామీ ఇచ్చారు.నిరుద్యోగ యువతి యువకులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,శిక్షణ పొందేవారు నేరుగా తన పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఏకాగ్రత,పట్టుదలతో పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని నిరుద్యోగ యువతకు సూచించారు.


# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త) : ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని ఆదరించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కోరారు.గండేపల్లి మండలం తాళ్లూరు లో రెండవ రోజు గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటి బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది అనే విషయాలను వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ చలగళ్ళ దొరబాబు, జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు,మండల పార్టీ అధ్యక్షులు కందుల చిట్టిబాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిన్నివీరబాబు, గ్రామ సర్పంచ్ శీలా మంతుల వీరబాబు, ఒబిన్ని సత్యనారాయణ, చెల్లూరి రాంబాబు,అడబాల ఆంజనేయులు, ముల్లంపాక సురేష్, మద్దిపట్ల రామకృష్ణ, దొమ్మ శ్రీను, ఎంపీడీవో రామన్, ఈవోపీఆర్డి మూర్తి, కార్యదర్శి పోతుల శిరీష,వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడువారాలు 27 ప్రదక్షణలు ప్రారంభోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ



అమలాపురం,అక్టోబరు29,ప్రభాతవార్త : జిల్లాలో పెళ్లిళ్ల వెంకన్నగా పేరుగాంచిన అమలాపురం శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామి వారిని దర్శించు కునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. స్వామివారిని ఒకసారైనా దర్శించుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఒకొక్క ఆలయం ఒకొక్క విశిష్టతను కలిగి ఉన్నది. అలా వెంకటేశ్వర స్వామి గుడిలో ఏడువారాలు 27 ప్రదక్షణలు చేసి మనస్సులోని కోరికను పవన సుతుడికి నివేదిస్తే తప్పకుండా ఆ కోరిక నెరవేరు తుందని భక్తులు నమ్మకం.ఇలా అమలాపురం వెంకన్న ఆలయంలో గతంలో కొన్నేళ్ళక్రితం ఈ ప్రదక్షణలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకునేవారు .మళ్ళీభక్తుల కోరిక మేర పండితుల నిర్ణయంచిన ప్రకారంగా కార్తీకమాసం క్షేరాబ్ది ద్వాదశి విష్ణుపర్వం సందర్భంగా వచ్చే నెల 5వతేది శనివారం ఉదయం 8.30 ప్రారంభిస్తున్నారు. ఏడు వారాలు 27 ప్రదక్షణలు (నక్షత్ర ప్రదక్షణలు) చేసి స్వామివారి అనుగ్రహముతో విద్యా,వివాహ, వ్యాపార ,ఉద్యోగ, వ్యవసాయ మొదలగు భక్తుల కోర్కెలను తీరి, అష్టైశ్వర్యాలు చేకూరు తాయని పండితులు చెబుతున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి సంబంధించిన బ్రోచర్ను ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవి, ఈఓ సాయిబాబు ,ట్రస్ట్ బోర్డు సభ్యులు ఆవిష్కరించారు.

# ఘనంగా లక్ష రుద్రాక్ష పూజ



మామిడికుదురు. అక్టోబర్29 ప్రభాతవార్త : మామిడికుదురు మండలం లోని పాసర్లపూడిబాడవలో కొలువు తీరిఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం లక్ష రుద్రాక్ష, లక్ష బిల్వార్చన పూజలు ఘనంగా జరిగాయి. పిఠాపురానికి చెందిన బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో గంధం గోపాల్, లహరి దంపతులు కర్తలుగా పాల్గొని పూజలను ఘనంగా జరిపించారు. దీనిలో భాగంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మల్లేశ్వరస్వామికి పంచామృతాలతో అభిషేకాలు జరిపించారు. అనంతరం లక్ష బిల్వార్చన, లక్ష రుద్రాక్ష పూజలు నిర్వహించారు.భ్రమరాంబ దేవికి లక్ష కుంకుమార్చన పూజ చేశారు. ఈపూజాకార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని, అమ్మ వార్లను దర్శించుకున్నారు.

# భక్తిశ్రద్ధలతోనాగులచవితిపండగ



కోరుకొండ అక్టోబర్ 29 (ప్రభాతవార్త) కోరుకొండ మండలంలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండగను భక్తులు పొలాల్లో ఏర్పడిన పుట్టలవద్ద నిర్వహించారు. తమ ఇష్ట దైవంగా కొలిచే నాగేంద్రుని తలుచుకొని పిల్లలు పెద్దలు గ్రుడ్డు పాలు చిమ్మిలి చలివిడి వడపప్పు మొదలగు పదార్థాలను పుట్టల వద్ద వేసి, అర్ధరాత్రి అపరాత్రులు పొలాల్లో తిరుగుతూ ఉంటాము తమకు ఎటువంటి హాని కలిగించవద్దని కోరుకుంటూనోములు తీర్చుకున్నారు. దాన్లో భాగంగానే ఓం శివశక్తి పీఠం గాదరాడలో వేంచేసిన శ్రీ నాగదేవత అమ్మవారికి, పంచ నాగ బంధాలకు, కార్తీక మాసంలో శనివారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దంపతుల ఆధ్వర్యంలో విశేషంగా ప్రాతః కాలానే పంచామృత అభిషేకం, నాగ దోష కాల సర్ప దోష, రాహు కేతు పూజలు, విశేషంగా నిర్వహించారు. పలు దూర ప్రాంతాల నుండి భక్తులు సంతానార్థం చెవి పోటు కంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు అభిషేకాలు అర్చనలు జరుపుకొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిత్యం నిర్వహించే శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్న సమారాధనలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి నెల కొన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస చేయడం జరుగుతుంది

## ఎ పి ఓ జనరల్, సి హెచ్. శ్రీనివాసరావు




రంపచోడవరం, అక్టోబర్ 29 ప్రభాత వార్త : ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, సి హెచ్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఏ విధంగా అమలు చేయుచున్నది, విద్యార్థులకు వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు ఏ విధంగా గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వారి ఆధ్వర్యంలో ఈ వసతి గృహంలో రాత్రి బస చేయడం జరిగిందని ఆయన తెలిపారు, ఏజెన్సీలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మెనూ, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన తదితర అంశాలపై ప్రతి నెల కొన్ని ఆశ్రమ పాఠశాలలో రాత్రి బసలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మండల సచివాలయ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా రఘురాం



గండేపల్లి అక్టోబర్ 29 (ప్రభాతవార్త): గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పర్తి నిఖిల్ కృష్ణ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ దారపురెడ్డి తాతాజీ రావు, కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా జనరల్ సెక్రెటరీ బి జాన్ క్రిస్టోఫర్, జిల్లా ఈసీ మెంబర్ మధు చరణ్ ఆధ్వర్యంలో గండేపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికై ఒక యూనిటీగా ముందుకు సాగేందుకే ఏర్పాటు చేయడమైనదన్నారు. ప్రతి ఒక్క సచివాలయం కలుపుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. మండల అధ్యక్షులు గా కంటిపూడి రఘురాం, జనరల్ సెక్రెటరీ మద్దిపాటి శ్రీరామ్, మహిళా విభాగ సెక్రెటరీ విజయలక్ష్మి ,ట్రెజరర్ కామేశ్వరి తదితర కమిటీ సభ్యులను ఎన్నుకుని ఘనంగా సన్మానించారు. సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## ఈ కేవైసి పై అభ్యంతరాలు తెలియజేయాలి



ఏలేశ్వరం అక్టోబర్ 29 (ప్రభాతవార్త): ఖరీఫ్ సీజన్ 2022 సంవత్సరంగాను పంట ఈ కేవైసీ వివరాలు నమోదు పూర్తయ్యాయని రైతులు వీటిపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న నాలుగు రోజుల్లో రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందికి తెలియపరచాలని మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ కేంద్రాల్లో పంట నమోదు వివరాలను ఈ నెల 30వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతులందరూ వివరాలను పరిశీలించుకుని అభ్యంతరాలు ఏమైనా ఉన్నట్లయితే రైతు భరోసా కేంద్రాల్లో ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు.

## బయో మెథనేషన్ ప్లాంట్ తో చెత్త సమస్యకు పరిష్కారం - ఏ డి సి నాగ నరసింహారావు



కాకినాడ సిటీ, అక్టోబర్ 29,(ప్రభాతవార్త) : చొల్లంగి వద్ద ఏర్పాటు కానున్న బయోమెథనేషన్ ప్లాంట్ ( వేస్ట్ టు ఎనర్జీ ) ద్వారా త్వరలో చెత్త సమస్యకు పరిష్కారం లభిస్తుందని, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు తెలిపారు. శనివారం ఆయన బొందగుంటలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను సందర్శించారు. హూపర్ టిప్పర్ వాహనాల ద్వారా సేకరించిన తడి,పొడి చెత్తను వెహికల్ యార్డ్ లో వేరువేరుగా అందిస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. ఈ చెత్తను ప్రాసెసింగ్ చేసే విధానంపై అక్కడి సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా ఏడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ చొల్లంగి గ్రామం వద్ద స్మార్ట్ సిటీ ద్వారా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ రాబోతుందన్నారు. ఇందుకు సంబంధించి ఓ ప్రైవేట్ సంస్థ ఏర్పాట్లు చేస్తోందని, రోజూ 40 టన్నుల సామర్థ్యంతో ఏర్పాటయ్యే ఈ ప్లాంట్లో తడి చెత్త నుంచి సి ఎన్ జి గ్యాస్ ఉత్పత్తి చేయనున్నారనీ, ఈ బయో మెథనేషన్ ప్లాంట్ అందుబాటులోకి వస్తే కాకినాడ నగరంలోని తడి చెత్త నేరుగా ప్రాసెసింగ్ కోసం చొల్లంగి ప్లాంట్ కు తరలిస్తారన్నారు. దీనివల్ల చాలా వరకు చెత్త సమస్యకు పరిష్కారం లభిస్తుంన్నారు. ప్రజలు కూడా సహకరించి తడి పొడి చెత్తను వేరువేరుగా అందజేస్తే ప్రాసెసింగ్ ప్రక్రియ సులభతరమవు తుందని చెప్పారు. చెత్తను వేరువేరుగా డస్ట్ బిన్లలో మాత్రమే ఉ ంచి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని ఎడిసి నాగనరసింహారావు కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ నివారణ అవగాహన సదస్సు -మెడికవర్ హాస్పిటల్



కాకినాడ రూరల్, అక్టోబర్ 29,(ప్రభాతవార్త) : స్థానిక అచ్చంపేట జంక్షన్ సమీపంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో విశేష సేవలందిస్తున్న మెడికవర్ హాస్పిటల్లో శనివారం వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భగా న్యూరాలజీ ప్రత్యేక విభాగం వైద్యులచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా న్యూరోలాజిస్ట్ డాక్టర్ రోహిత్, న్యూరోసర్జన్ డాక్టర్ చందు లింగోలు డాక్టర్ క్రిటికల్ కేర్ డాక్టర్ వి. జయ ప్రకాష్,డాక్టర్ రామకృష్ణ, హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతీ నలుగురులో ఒకరికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని , వ్యాధి పట్ల అవగాహన,జాగ్రత్త వహించాలని వారు కోరారు. ముందుగా వ్యాధిని గుర్తించడం ఎలా అనే విషయాలును డాక్టర్ రోహిత్ వివరించారు.. బ్రెయిన్ స్ట్రోక్ రావటానికి ఈ ఫాస్ట్ లక్షణాలును వెంటనే గుర్తుంచి నాలుగు గంటల లోపు హాస్పిటల్ తీసుకుని వచ్చినట్లయితే ప్రమాదం నుండి రక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మంచి పౌష్టిక ఆహారం, మానసిక ఒత్తిడి లేకుండా ఉండటం, మధ్యపానం,దూమపానానకి దూరంగా ఉండటంవలన బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయిని తెలిపారు. ప్రతీ ఒక్కరూ వ్యాయామాన్ని తప్పకుండా చేస్తూ తగు జాగ్రత్తులు తీసుకోవాలిని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ కాకినాడ హెడ్ సిద్ధారెడ్డి, మెడికవర్ వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధత కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి - సబ్ రిజిస్టార్



అనపర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది ప్రజలు స్థిరస్తుల విషయమై రిజిస్టర్ కాని పత్రముల ద్వారా వ్యవహారములు జరుగుతూ ఉంటాయని, రిజిస్టర్ కానీ పత్రాలు చట్టరీత్యా చెల్లుబాటు కావని స్థిరాస్తుల విషయంలో ఏ వ్యవహారం అయినను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అనపర్తి సబ్ రిజిస్టర్ నరసింహారావు అన్నారు. ఉన్నతాధికారి ఆదేశాల మేరకు మండలంలోని రామవరం గ్రామంలో శనివారం రిజిస్ట్రేషన్ విషయమై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ పంపకం వ్యవహారములు గాని, దాన పట్టా వ్యవహారములు గాని, కొనుగోలు వ్యవహారంలో గాని, రుణములు ఇచ్చి వ్యవహారములు గాని చట్ట ప్రకారం చెల్లుబాటు అవ్వాలంటే అవి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. రిజిస్టర్ కానీ పత్రములతో వ్యవహరించుచు తదుపరి రిజిస్ట్రేషన్ కు వచ్చిన అధిక మొత్తంలో అపరాద రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వస్తుందని, ప్రజలు రిజిస్ట్రేషన్ ల విషయంలో సరైన అవగాహన చేసుకుని ప్రతి వ్యవహారంలో తప్పక రిజిస్టర్ చేసుకోవాలని అప్పుడే ఆ వ్యవహారము పూర్తి స్థాయిలో చట్టరీత్యా చెల్లుబాటు అవుతుందని అన్నారు. అనంతరం రిజిస్ట్రేషన్ విషయంలో ప్రజల అడిగిన సందేహాలకు సబ్ రిజిస్టర్ సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సభ్యుల కృష్ణారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గొలుగురి గోవిందరెడ్డి, ఇతర నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, సబ్ రిజిస్టర్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మునిస్వామి



యానాం అక్టోబర్ 29 , ప్రభాత వార్త : యానాం నియోజకవర్గం యానం ప్రాంతీయ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మునుస్వామి శనివారం ఉదయం 10.30 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించారు. అనంతరం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మునిస్వామిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ మేరకు పరిపాలనాధికారి కార్యాలయం సూపరింటెండెంట్,కార్యాలయ సిబ్బంది పరిచయం చేసుకుని సత్కరించారు. ఎస్పీ పి బాలచంద్రన్, సి.ఐ. శివగణేష్,అలాగే యానాంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రముఖులు,దేవస్థాన కమిటీ ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు,ఆయా గ్రామాల పెద్దలు తదితరులు శాలువాలతో సత్కరించారు.

## ప్రశాంత వాతావరణానికి పరస్పరం సహకరించుకుందాం



సీతానగరం అక్టోబర్ 29 ప్రభాతవార్త : గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పరస్పరం సహకరించుకుందామని కూనవరం గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కూనవరం గ్రామంలో విలేకర్లతో మాట్లాడుతూ దీపావళి పండుగరోజు యువకుల మధ్య జరిగిన గొడవ ఇతరుల జోక్యంతో అది పెద్ద గోడవగా మారిందని ఐతే సమస్యను ఇరు వర్గాల పెద్దలు కలిసి చర్చించుకుని పరిష్కరించుకుంటామని అన్నారు. గ్రామంలో రెండు సామాజిక వర్గాలవారు సోదరభావంతో కలిసి మెలిసి వుంటూన్నామని ఈ సమస్యను కూడా ఆ విధంగానే పరిష్కరించుకుంటామని అన్నారు. గొడవ జరిగిన సందర్భంలో ముందుగా ఎవరు దాడిచేసిన కూడా ప్రశాంత వాతావరణానికి అందరూ సానుకూలంగా ఉన్నామని అన్నారు. గ్రామంలో జరిగిన గొడవకు స్థానిక ఎమ్మెల్యేకు ఏ విధమైన సబంధం లేదని గొడవలు పెట్టుకోండి అని ఏ ఎమ్మెల్యే చెప్పరని అన్నారు. ఎంతోమందికి అనేక రకాలుగా వివిధ ఆసుపత్రుల్లో అనేక విధాలుగా ప్రజలకు ఎమ్మెల్యే కుటుంభం సహకరించారనే విషయాన్ని గుర్తెరగాలని అనవసర ఆరోపణలు చేయొద్దని అన్నారు. మంచి వాతవరణానికి సహకరించుకుండామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెంటపాటి సత్యనారాయణ, అయ్యుల పాపారావు, మాధవరపు వీరభద్రరావు, వెంటపాటి సత్యనారాయణ, మండపాక గణేష్, సుంకర రామకృష్ణ, మాధవరపు శ్రీను, పెదపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి సహకారం



సీతానగరం అక్టోబర్ 29 ప్రభాతవార్త : మండలంలో రాపాక పంచాయతీ పరిధిలో బట్టు గంగారత్నం ఇల్లు అగ్నిప్రమాదానికి గురయ్యింది స్థానికులు సకాలంలో స్పందించి మంటలు అర్పినప్పటికీ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారుగా 50వేల రూపాయలు ఆస్థి నష్టం జరిగింది. బాధితురాలికి చెందిన పత్రాలు, ఆధార్ కార్డు, బట్టలు పూర్తిగా కాలిపోయాయి. రెవెన్యూ పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని వివరాలు నమోదు చేశారు. జక్కంపూడి ఫౌండేషన్ తరపున 25కేజీల బియ్యం, నిత్యావసరాలు అందించారు. జనసేన పార్టీ తరపున 5వేల రూపాయలు 25కేజీల బియ్యం అందించారు.

## జక్కంపూడి రాజా కృషితోనే పంపింగ్ స్కీం నిర్మాణానికి 91 కోట్ల10లక్షల రూపాయలు నిధులుమంజూరు



కోరుకొండ అక్టోబర్ 29 (ప్రభాతవార్త)రానున్నరోజుల్లో ధీమాగా రైతులు వ్యవసాయం చేసుకునేందుకు రాజనగరం నియోజవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా కృషితోనే 91 కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయని కోరుకొండ మండల కన్వీనర్ అడపా కనకరాజు, సీతానగరం కన్వీనర్ గంటా శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నక్కా రాంబాబులు పేర్కొన్నారు. కోరుకొండ నరసాపురం మధ్యలో ఉన్న అడపా కనకరాజు ఫార్మ్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీతానగరం కోరుకొండ మండలాలకు సంబంధించిన సుమారు 30 గ్రామాల ప్రజలు గత 100 సంవత్సరాల నుండి చేతికొచ్చే పంటను వరద ముంపుకు గురై లబోదిబో మంటున్న వైనంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న రైతులకు అండగా జక్కంపూడి రాజా శాశ్వత పరిష్కారాన దిశగా కృషిచేసి సుమారు 92 కోట్ల రూపాయల నిధులను తెచ్చిన ఘనత జక్కంపూడి రాజకీయ దక్కిందని అన్నారు. బొబ్బిలంక పంపింగ్ స్కీం నిర్మాణానికి సుమారు 92 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి శాశ్వత పరిష్కారానికి కృషిచేసిన రాజాకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. గురై సుమారు 20వేల ఎకరాలు ప్రతి సంవత్సరం ముంపుకు గురయ్యదని ఈ పంపింగ్ స్కీం నిర్మాణం ద్వారా సంవత్సరానికి 400 కోట్ల రూపాయలు రైతులు లబ్ధి పొందుతారని అన్నారు. ప్రాజెక్టు పూర్తయిన అనంతరం జక్కంపూడి రాజాను రైతు బాంధవుడు గానే రైతులు కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, కో కన్వీనర్ గణేశుల పోసియ్య, బూరుగుడి వ్యవసాయ వరపతిసంఘం అధ్యక్షులు బుడ్డిగసత్యనారాయణమూర్తి,వాకా నరసింహారావు, బొరుసు బద్రి, పిట్టాకృష్ణా, ఎడ్ల సత్యనారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొల్ల బాబు, ఉండేశ్వరపురం సర్పంచ్ మాకాల ఈశ్వరరావు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య, లౌకిక విధానాలు అడ్డుకోవాలి. సీపీఎం మండల కార్యదర్శి లోతా రామారావు



రాజవొమ్మంగి, అక్టోబరు 29, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజాస్వామ్య లౌకిక విధానాలు అడ్డుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని సిపిఎం మండల కార్యదర్శి లోతా రామారావు అన్నారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద టి శ్రీను అధ్యక్షతన మండలకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మనదేశంలో ఆర్థిక పరిస్థితి, ప్రజల ఆరోగ్యం, విద్య, ఉద్యోగ అవకాశలుపై ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని అధికార వైసీపి, ప్రతిపక్ష టిడీపి పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కి వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపి ప్రభుత్వం ప్రజలపై ధరబారాలు మోపడం సరి కాదన్నారు. ఈనేపథ్యంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపియం మండల నాయకులు కె సూరిబాబు, కె జగన్నాదం, ఎం రమేష్, పి సత్యనారాయణ, పి రాంబాబు, రామరాజు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద భాదితురాలుకి ఆర్థికసాయం



వోతుగూడెం (డొంకరాయి) ప్రభాతవార్త అక్టోబరు:29 వైరావమవరం మండలం బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిదిలో గల, సింధువాడ గ్రామంలో శుక్రవారం రాత్రి కరెంట్ షార్ట్ షార్క్యూట్ వలన జరిగిన అగ్ని ప్రమాదంలో ఆ గ్రామంలో నివస్తున్న మినీ అంగన్వాడీ వర్కర్ కిలో మితుల ఇల్లు ఇంటిలోని సామాన్లు పూర్తిగా కాలి బుడిదైపోయాయి, నష్టపోయిన మితుల కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పరంగా చిరు సాహయంగా 5000 రూపాయలు ఇవ్వటం జరిగిందని యం.పి.టి.సి టిడిపి నాయకులు కరకా.వెంకటరమణ తెలిపారు. అలాగే ప్రభుత్వ తక్షణ సహాయంగా తాహసిల్దార్ వారి అదేశంపై స్థానిక వి.ఆర్.ఒ, 20 కేజీల బియ్యం, కేజీ కంది పప్పు,కేజీ నూనె,కేజీ పంచదార, ఏర్పాటు చేయగా వాటిని కూడా బాదితరాలు కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలిపారు.

## వెంకన్న గుడి కి పోటెత్తిన భక్తులు..



బిక్కవోలు ప్రభాత వార్త అక్టోబర్29 : బిక్కవోలు మండలం బలభద్రపురం లో నాగుల చవితి మరియు కార్తీక మాసం మొదటి శనివారం సందర్బంగా శ్రీ దేవి బూ దేవి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో భక్తులు స్వామి వారు ని దర్శనం చేసుకొన్నారు .తూర్పు తిరుమల గా ఖ్యాతి చెందిన ఈ ఆలయం లో వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం దూర ప్రాంతాల భక్తులు రావడం జరుగుతుంది. సుమారు 5000 మంది వరకు భక్తులు స్వామి వారు ని దర్శనం చేసుకొన్నారు. మూడు వేల మంది భక్తులు అన్నదానం కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు అని ఆలయ కమిటీ చైర్మన్ మల్లిడి గంగా రెడ్డి తెలియచేశారు.

## పేకాట స్థావరం పై పోలీసులు - దాడి కేసు నమోదు

మామిడికుదురు. అక్టోబర్29 ప్రభాతవార్త : పెదపట్నం లంక గ్రామంలో గోదావరి నది ఒడ్డున పేకాట స్థావరం పై నగరం పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ఆదే గ్రామానికి చెందిన ఐదుగురు పేకాట రాయుళ్లని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3460 నగదు స్వాధీనం చేసుకున్నట్లు నగరం ఎస్ ఐ షేక్ జానీ బాషా శనివారం తెలిపారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు అయితే దానికి సంబంధించిన సమాచారం నగరం పోలీసులకి ఇవ్వాలని ఎస్ ఐ సూచించారు.సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా , త్రాగి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు .

## కిమ్స్ లో హీరో అల్లు శిరీష్ సందడి

అమలాపురం,అక్టోబరు29,ప్రభాతవార్త : కిమ్స్ వైద్య కళాశాల లో ప్రముఖ సినీ నటుడు అల్లు శిరీష్ సందడి చేశారు.స్మార్క్-2022 మెడికోన్ కాన్ఫరెన్స్ 2వ రోజు కార్యక్రమంలో భాగంగా సెలబ్రిటీ నైట్ కి హీరో శిరీష్ విచ్చేసి విద్యార్థులతో కలిసి హంగామా చేశారు.ఈ సందర్భంగా అల్లు శిరీష్ మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా విలువైనదని దానిని సరైన రీతిలో ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. స్మార్క్- 2022 మెడికోన్ కాన్ఫరెన్స్ కి దక్షిణ భారత రాష్ట్రాలు నుండి సుమారు 2500 మంది వైద్య విద్యార్థులు పాల్గొని వర్కుషాప్,కేసు ప్రెసెంటేషన్,పోస్టర్ ప్రసెంటేషన్ వివిధ రకాల వైద్యవృత్తికి సంబందించినవి తెలుసుకున్నారు. ఈకాన్ఫరెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఆనందాచార్య, జి.ఎం. రమేష్, అనంతవర్మల పర్యవేక్షణలో నిర్వహించారు.ఇందులో భాగంగా సెలబ్రిటీ నైట్ కి శిరీష్ పాటు ప్రముఖ సింగర్స్ యామిని మరియు సాయిచరణ్ బ్యాండ్ తమ పాటలతో యువతని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు (చైతన్య రాజు),ఏం.డి. రవికిరణ్ వర్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద ఆచార్య, ఎక్సరియన్స్ బ్యాచ్ పాల్గున్నారు.కిమ్స్ యాజమాన్యం తరుపున అల్లు శిరీష్ ని మెమెంటో మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కడియం లో ఆక్రమణల తొలగింపు



కడియం (ప్రభాతవార్త) మండల కేంద్రం కడియం లో రైతు బజారు ఏర్పాటుకు అడ్డంకిగా నిలిచిన ఆక్రమణలను శనివారం రెవిన్యూ, ఆర్ అండ్ బి అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో తొలగింపు కార్యక్రమం చేపట్టారు. కడియం ప్రధాన కాల్వకు ఆనుకుని ఆర్ అండ్ బి కి సంబంధించిన సుమారు 50 సెంట్లు భూమిని రైతు బజార్ ఏర్పాటుకు అధికారులు గుర్తించారు. ఎంపీ మార్గాని భరత్ రామ్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు అభ్యర్థన మేరకు ఆకాంక్షల మేరకు 61లక్షలు నిధులను మంజూరు చేయించారు. అయితే ఇందుకోసం నిర్దేశించిన స్థలంలోని ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడంతో రెండు సంవత్సరాలుగా రైతు బజార్ ఏర్పాటుకు అడ్డంకి ఏర్పడింది. ఎట్టకేలకు కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో అధికారులు ఆక్రమణ తొలగింపు చేపట్టారు. దీంతో సర్వత్ర హర్షం వ్యక్తం మౌతుంది.

## ఘనంగా మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

### - మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాకినీడి బాబు
### - ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి రాజా, ఎంపీ గీత



తుని, అక్టోబర్ 29, ప్రభాతవార్త : తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ చైర్మన్ గా మాకినీడి వెంకట సత్యనారాయణ మూర్తి( బాబు), వైస్ చైర్మన్ గా వెలగా వెంకటకృష్ణాజీ, కార్యవర్గ సభ్యులుగా అన్నెంరెడ్డి వీర రాఘవులు, కరిని దివ్య శ్యామల, బత్తుల సుధారాణి, ఎల్ సత్యవతి, బి. సత్యవతి, నామాల నాగమణి, కాకర్లపూడి వెంకటపతి రామరాజు, దండం వీర నాగేశ్వరరావు, దండా పుష్పావతి, దారకొండ రాజారత్నం, దాసరి జగ్గరాజు, తూము రమణ, షేక్ బేబీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ అభివృద్ధి కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ప్రజల ఆశీస్సులతో రానున్న 30 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలుగా, వామపక్షాలు కలిసి పోటీ చేసినా వైసిపి ఒంటరిగానే 2024 ఎన్నికల్లో పోటీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో175కి 175 సీట్లు గెలిచి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని రైతుల కోసం కాకినాడ ఎస్ఇజెడ్ కోసం సేకరించిన 2 వేల ఎకరాల భూమిని తిరిగి రైతులకు అందజేశారన్నారు. తుని ఏరియా ఆసుపత్రిని 16 కోట్ల రూపాయలతోఅభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఏరియా ఆసుపత్రి ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వంద సంవత్సరాలు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆంజనేయులు, పరికి కార్పొరేషన్ చైర్ పర్సన్ పురుషోత్తం గంగాభవాని, మున్సిపల్ చైర్ పర్సన్ ఏలూరి సుధా బాలు, ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ పోతుల లక్ష్మణ్,మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పామర్తి మహేష్ , ఎంపీపీ బొప్పన రాము, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు,వైసీపీ నేతలు పోలిశెట్టి సోమరాజు, మాకినీడి గాంధీ, సకురు నాగేంద్ర నెహ్రూ,కొయ్య మురళీకృష్ణ, రేలంగి రమణ గౌడ్,అలిశెట్టి సూర్యచక్ర రెడ్డి, కలిదిండి సత్యనారాయణ రాజు, షేక్ క్వాజా, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం కోసం మీడియా ను ఆశ్రయించిన మహిళ



బిక్కవోలు ప్రభాత వార్త అక్టోబర్29 : తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొల్లి మేరి అనే మహిళ తనకు తన స్థల విషయంలో న్యాయం చేయాలని మీడియాని ఆశ్రయించింది.మీడియా సమావేశంలో బాధితరాలు మేరీ మాట్లాడుతూ తనకు పూర్వం నుంచి వస్తున్న ఆస్తుల విషయంలో కొంతమంది తనని వేధిస్తున్నారుఅని, స్థలం వివాదం లో కొంతమంది నాయకులు హస్తం కూడా ఉందని ఆరోపిస్తుంది.తన అత్తగారి హాయం నుంచి వస్తున్న స్థలం ఇప్పుడు ఆమె చనిపోయిన తరువాత వచ్చి నీకు,నీ కుటుంబ సభ్యులుకు ఎలాంటి హక్కు లేదుని,దౌర్జన్యం చేసి,బెదరించి,అసభ్యంగా మాట్లాడటమే కాకుండా,ఎప్పటినుంచో ఉన్న పూరిగుడిసెని పడగొట్టి,అలాగే అరటి చెట్లును,మొక్కలును అన్యాయంగా నరికివేయడమే కాకుండా ఎవరితో చెప్పుకుంటావో,ఏమి చేసుకుంటావో, చేసుకో అని భయపెడుతున్నారుని ఆవేదన వ్యక్తం చేసింది.ఊరిలో ఉన్న ఒక పెద్ద మనిషి తగువు పెట్టి డబ్బులు డిమాండ్ చేసారుని,డబ్బులు ఇవ్వలేకపోవడంతో అవతలి వారి తరుపున ఆ పెద్ద మనిషి మాట్లాడుతున్నారుని,నీకు ఎలాంటి హక్కు లేదుని చెప్పుతున్నాడుని వాపోయింది.పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎలాంటి ఉపయోగం లేదని,మహిళగా ఒక్కదానినే పోరాడుతున్నా, తనకు ఎవరు న్యాయం చేయడం లేదుని, మీడియా వారైన తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

## డ్రైవర్ అనుమానాస్పద మృతి

అమలాపురం,అక్టోబరు29,ప్రభాతవార్త : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డివిజన్ పంచాయతీరాజ్ అధికారి డ్రైవర్ కల్లుటూరి విజయ మోహన్ అనుమానస్పద స్థితి లో మృతి చెందాడు.కృష్ణా జిల్లా గుడివాడ కు చెందిన ఆయన అమలాపురం డి పి ఓ విక్టరీ వద్ద డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.ఉద్యోగ రీత్యా అమలాపురం రూరల్ మండలం నడిపూడిలో నివాసముంటున్న ఇంట్లో అనుమానస్పద స్థితిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అమలాపురం రూరల్ ఎస్సై పరదేశి తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డివిజన్ స్థాయి క్రీడలకు 55 మంది విద్యార్థులు ఎంపిక



రాజవొమ్మంగి, అక్టోబర్ 29, ప్రభాతవార్త : స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా వచ్చే నెల 7, 8 తేదీల్లో ముసురుమిల్లి ఆశ్రమ స్కూల్లో జరిగే డివిజన్ స్థాయి క్రీడల్లో ఎంపికకు మండలంలో ఎంపికైన 55 మంది విద్యార్థిని, విద్యార్థులు రాజవొమ్మంగి మండలం నుండి పాల్గొంటున్నట్లు రాజవొమ్మంగి మండల అకడమిక్ ఆఫీసర్, ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాజవొమ్మంగి ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడాకారులు ఎంపిక జరిగిందన్నారు రాజవొమ్మంగి, బోర్నగూడెం, జడ్డంగి, సింగంపల్లి, వాతంగి ఆశ్రమ స్కూల్స్, రాజవొమ్మంగి ఏ.పి.ఆర్ స్కూల్, కాలేజీ, మూడు జడ్పీ హైస్కూల్ నుండి 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వాలీబాల్ కబాడ్డి, ఖోఖో, టెన్నికాయిట్, షటిల్, చదరంగం, షాట్ పుట్, 1,500 మీటర్లు 100 మీటర్లు, 200 మీటర్లు, లాంగ్ జంప్, డిస్క్ త్రో, జావింగ్ త్రో పోటీల్లో 55 మంది ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో పి. ఇ. టి, పి.డిలు రామలక్ష్మి, కుమారి, సుధ, ధర్మరాజు, రాంబాబు, మడకం సుజనదొర, శివాజీ, రమ్య, హైమా, సునీల్ ఆంటోని, నాగరాజు, చిన్నారావు, పాల్గొన్నారు

## పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది : ఎమ్మెల్యే చిట్టిబాబు



అయినవిల్లి, అక్టోబర్ 29 ( ప్రభాత వార్త ) : పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి పండు అధ్యక్షతన శనివారం ఎమ్మెల్యే చిట్టిబాబు చేతుల మీదుగా అంగనవాడి కార్యకర్తలకు చరవాణీ ( మొబైల్ సెల్ ఫోన్ ) ప్రీస్కూల్ కిడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అంగన్వాడీ సెంటర్లలో గ్రామాల్లోని చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు, కిషోర బాలికలకు అందించే పౌష్టికాహార వివరాలతో పాటు బాలింతలు, గర్భిణుల వివరాలను అంగన్వాడీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు వివిధ రికార్డుల్లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కార్యకర్తల సమయం వృథా కాకుండా ఉండేందుకు మీరు చేపట్టే ప్రతీ పనిని, ఆ సమయాన్ని ఆదా చేయుట కొరకై ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ విధానాన్ని మీరు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ , సర్పంచ్ లు వార జయసావిత్రి లక్ష్మీ నరసింహ రామ్ , కుడుపూడి శాంతవతి , ఎంపిటిసిలు ఇందుగుల వెంకటరామయ్య , కళ్ళేపల్లి సుబ్బరాజు , ఎడ్ల పండు , కుడుపూడి విద్యా సాగర్ , పులిదిండి ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

కాట్రేనికోన, ప్రభాతవార్త: మండల పరిధిలోని దొంతికుర్రు జడ్పి ఉన్నత పాఠశాలలో సచివాలయ పనులు కోసం వేసిన కరెంట్ వైర్లను నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఒక విద్యార్థి మృతికి, పలువురు గాయపడడానికి కారణమైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కాట్రేనికోన ఎస్సై టి.శ్రీనివాస్ తెలిపారు. మృతుడు నవీన్ తండ్రి యాడ్ల సత్యనారాయణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసామన్నారు. సచివాలయ భవన నిర్మాణ కాంట్రాక్టర్ బండి నాగరాజు, ఐరన్ మేస్త్రిలు చోడి దుర్గా ప్రసాద్, పిల్లి దుర్గా ప్రసాద్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.


**నాడు నేడు పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలి: ఎమ్మెల్సీ ఐవి డిమాండ్**

కాట్రేనికోన, ప్రభాతవార్త: నాడు నేడు పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. కాట్రేనికోన మండలం దొంతికుర్రు జడ్పి ఉన్నత పాటశాలలో దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలిచారు. మృతి చెందిన మూడో తరగతి చదువుతున్న యాడ్ల నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలన్నారు.ఈ సంఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. పాటశాల విలీనాన్ని చేపట్ట వద్దని, దీని వల్ల విద్యార్థులకు ఉపయోగ పడే అంశాలు లేవని విమర్శించారు. ఈ విషయమై పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో 3500 కిలోమీటర్ల మేర బస్సు యాత్ర చేపట్టి విలీనం వద్దని ప్రభుత్వానికి సూచించడం జరిగిందన్నారు. నేడు అదే విషయం దొంతికుర్రు పాటశాల విషయంలో రుజువయిందన్నారు. మూడు నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు పరిస్థితులపై అవగాహన ఉండదని, వారిని ప్రత్యేకంగా ఉంచి చదువు చెప్పాలన్నారు. పాటశాల ఆవరణలో ప్రభుత్వ భవనాలను నిర్మించ వద్దని హైకోర్ట్ ఆదేశాలు జారి చేసినా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ప్రజా సంఘాల నాయకులు దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని శనివారం పరిశిలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిపిఎం పార్టి జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు,యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెంకె వెంకటేశ్వర రావు, ఎస్.జ్యోతిబసు, సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ లు మాట్లాడుతూ మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎన్. శివ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ జివివి సత్యనారాయణ సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్య బోధనపై దృష్టి లేకుండా నాడు నేడు పనులను పర్యవేక్షించే బాధ్యత అప్పగించడంతో ఒత్తిడికి గురవుతున్నారన్నారు.

**ఎమ్మెల్సీ, వైకాపా నాయకుల మధ్య వాగ్వివాదం**

ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరావు జరిగిన సంఘటన పై ప్రభుత్వాన్ని విమర్శిస్తూ మీడియాతో మాట్లాడుతుండగా వైకాపా నాయకులు అడ్డు తగలడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతం అరుపులు కేకలతో దద్దరిల్లింది. ఒకరి ఒకరు తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసుకున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో వాగ్వివాదం సద్దుమణిగింది. జడ్పిటిసి నేల కిషోర్ కుమార్, వైకాపా మండల కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి, సొసైటీ అధ్యక్షుడు జగడం బాలయోగి,మోకా అప్పాజీ, గెల్లా రాజేంద్ర ప్రసాద్, వడ్డీ శ్యాం ప్రసాద్ తదితరులున్నారు.

## ఘనంగా నాగుల చవితి పూజలు, పుట్టలను శుభ్రం చేసి పూజలు నిర్వహించిన భక్తులు



యు.కొత్తపల్లి ప్రభాతవార్త : మండలంలో పలుచోట్ల నాగుల చవితి పూజలు ఘనంగా జరుపుకున్నారు. నాగులచవితి రోజున నాగ దేవత ని పూజించడం వల్ల సర్పదోషాలు తొలగిపోతాయని చెబుతారు. ముఖ్యంగా కుజ దోషము, కాలసర్ప దోషాలు ఉన్నవారు నాగులచవితి రోజున, కాలసర్ప దోషానికి అధిపతి అయిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని పూజించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని చెబుతారు. ఇక నాగుల చవితి పండుగ రోజున మహిళలు విశేషంగా పుట్టలో పాలు పోసి, ఉపవాస దీక్షను ఆచరిస్తారు. నాగల చవితి పండుగ రోజున అందరూ తమ కుటుంబం సంతోషంగా ఉండాలని, శ్రేయస్సుతో ఉండాలని భావించి నాగ దేవతకు పూజాదికాలు నిర్వహిస్తారు. కార్తీక మాసం శివకేశవులకే కాక సుబ్రహ్మణ్యస్వామికి కూడా విశేషమైనదిగా చెప్పుకోవచ్చు. ఈ మాసం పేరే కార్తికేయుని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. అందుచేత ఈ మాసంలోని శుద్ధ చవితి నాడు సర్పరూప సుబ్రహ్మణ్య స్వామిని పూజించాలి. ఈ రోజును 'నాగుల చవితి', 'మహా చతుర్థి'అంటారు. నాగుల చవితి, దీపావళి వెళ్లిన నాలుగో రోజున, కార్తీక చతుర్థి నాడు వస్తుంది. ఈ రోజు పచ్చి చలిమిడి, చిమిలీ చేసుకుని, ఆవు పాలు, పూలు, పళ్ళు కూడా తీసుకుని, పాము పుట్ట దగ్గరకు వెళ్లి, నాగదేవతకు పూజ చేసి, పుట్ట కన్నులలో ఆవు పాలు పోసి, చలిమిడి, చిమిలి కూడా వేసి, రెండు మతాబులు, కాకరపువ్వులు లాంటివి వెలిగించుకుంటారు. పుట్ట దగ్గరకు వెళ్ళటం అలవాటు లేని వారు ఇంట్లోనే పూజా ప్రదేశంలో చలిమిడి నాగేంద్రుడుని పెట్టుకుని, పూజ చేసుకుంటారు.పాలు పోసి, చలిమిడి, చిమిలి, పాలు, పళ్ళు నైవేద్యం పెట్టుకుంటారు. నాగుల చవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం. వివాహం కానీ కన్యలు నాగుల చవితి చేసుకుంటే శీఘ్రంగా వివాహం జరుగుతుందని నమ్ముతారు. సంతానం లేని వారికి సంతాన యోగం కలుగుతుందని, మానసిక రుగ్మతలున్న వారికి మనోక్లేశాలు తొలిగి, ఆరోగ్య వంతులవుతారనీ, చెవి సంబంధించిన వ్యాధులు, చర్మ వ్యాధులు తొలిగి, పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారనీ భక్తులు నమ్ముతారు. అందుకే ఈ రోజు పుట్ట మన్నును శ్రద్ధగా చెవులపై ధరిస్తారు. యోగసాధన ద్వారా కుండలనీ శక్తి ని ఆరాధించడమే నాగులచవితి.
చిమిలి, పాలు, పళ్ళు నైవేద్యం పెట్టుకుంటారు. నాగుల చవితి నాడు నాగేంద్రుని శివభావముతో అర్పిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం. వివాహం కానీ కన్యలు నాగుల చవితి చేసుకుంటే శీఘ్రంగా వివాహం జరుగుతుందని నమ్ముతారు. సంతానం లేని వారికి సంతాన యోగం కలుగుతుందని, మానసిక రుగ్మతలున్న వారికి మనోక్లేశాలు తొలిగి, ఆరోగ్య వంతులవుతారనీ, చెవి సంబంధించిన వ్యాధులు, చర్మ వ్యాధులు తొలిగి, పరిపూర్ణ ఆరోగ్యవంతులవుతారనీ భక్తులు నమ్ముతారు. అందుకే ఈ రోజు పుట్ట మన్నును శ్రద్ధగా చెవులపై ధరిస్తారు. యోగసాధన ద్వారా కుండలనీ శక్తి ని ఆరాధించడమే నాగులచవితి.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

